రైతన్నల బీజీబీజీ

వడ్రంగి వద్ద పనిముట్లు చేయిస్తున్న రైతన్నలు

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 8 : క్రోధినామ సంవత్సర (ఉగాది) సందర్భంగా రైతులు పనులకు సన్నద్ధమయ్యారు. ఉగాది పర్వదినం నుంచే పనులు మొదలు పెట్టి భూమి చదును చేసే ఆచారం తెలుగు సంప్రదాయంగా వస్తున్నది. దీంతో మండలకేంద్రంలో వడ్రంగుల వద్ద రైతులు ఎవుసానికి సంబంధించిన పనిముట్లు చేయిస్తూ బిజీగా కనిపించారు.

మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు..

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 8 : రోడ్లపై సంచరించే మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నిర్మల్ పురపాలక సంఘ అధికారులు ముందుకు వచ్చారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతుంటే మరోపక్క పట్టణంలో బైల్ బజార్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గాంధీ పార్కు, ఈద్‌గాం చౌరస్తా ప్రాంతాలతో పాటు ఇతర చోట్ల సంచరించే మూగజీవాలకు తాగునీరుకి అల్లాడిపోతున్నాయి. దీన్ని గ్రహించిన మున్సిపల్ అదికారులు ఆయా చోట్ల నీటి తొట్టెలను ఏర్పాటు చేసి, నిత్యం ట్యాంకర్‌ల ద్వారా నీటిని నింపనున్నారు. ఇందుకు 10 నీటి తొట్టెలను సిద్ధం చేసినట్లు కమిషనర్ ఎస్‌వీఎన్ రాజు తెలిపారు.

ప్రయాణికులకు తాత్కాలిక షెడ్లు

అధికారులు ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్డు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 8 : పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల కోసం ఆర్టీసీ అదికారులు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేస్తున్నటుల నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద నిర్మల్-హైదరాబాద్ వెళ్లే ప్రయాణీకుల కోసం, ఖానాపూర్‌లోని ఐబీ వద్ద సోమవారం షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని, వీటిలో బైకులు, ఇతర వాహనాలు నిలుప వద్దని సూచించారు.

చిన్నారికి ఆర్థిక సాయం

ప్రతికతో నాయకుడు రంజీత్‌రెడ్డి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 7 : మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన న్యాకపు ప్రితికకు తల్లిదండ్రులను కోల్పయి అనాధగా మిగిలింది. దీంతో సుంకరి హన్మాండ్లు, పోసాని వద్ద ఉంటున్నది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు యువ నాయకుడు రంజీత్‌రెడ్డి తెలిపారు. పాప చదువుకునేందుకు కావాల్సిన ఖర్చులను తాను భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు చిన్నారి ప్రితిక, హన్మాండ్లు పేరున జాయింట్ అకౌంట్ తీసి, రూ.లక్ష జమ చేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం బ్యాంక్ వోచర్, బ్యాంక్ పాస్ పుస్తకాన్ని ఆ చిన్నారికి అందించారు.

వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయవచ్చు

ఎదులాపురం, ఏప్రిల్ 8 : పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైతే, భయపడకుండా 181, 100 టోల్ ఫ్రీ నంబర్‌ల్లకు ఫిర్యాదు చేయవచ్చని మహిళా సాధికారత జిల్లా-కో ఆర్డినేటర్ పవర్ యశోద ఉపాధి కూలీలకు సూచించారు. ఆదిలాబాద్ రూరల్ మండలం చందా, జందాపూర్ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సోమవారం వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం అవశ్యకత, మిషన్ శక్తి పథకం, దాని ఉప పథకాలపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. అనంతరం సఖి కేంద్రం కేస్ వర్కర్ నాగమణి మాట్లాడారు. బాధితులకు సఖి కేంద్రం ద్వారా ఐదు రకాల సేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నందు, ఉపాధి, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

దస్తురాబాద్, ఏప్రిల్ 8 : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాలని మండల సర్వ సభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. త్వరలో తేదీని నిర్ణయించి, సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశం వాయిదాపడే అవకాశం ఉందని గ్రహించిన పలు శాఖల అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు. 22 శాఖాలకు గాను కేవలం 6 శాఖల అధికారులు మాత్రమే వచ్చారు.

ఆసిఫ్‌కు ఘన స్వాగతం

నార్నూర్, ఏప్రిల్ 8 : మండల కేంద్రానికి చెందిన ఆసిఫ్.. అస్సాం రైఫిల్‌గా ఎంపికై, తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఆసిఫ్‌తో కేక్ కట్ చేయించారు. శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాశీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరల మహేందర్, నాయకులు మహ్మద్‌ఖుర్షి, గజానంద్, హైమద్, షేక్‌హుస్సేన్, బాబు, రఫీక్ యువకులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

తాడిహత్నూర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నార్నూర్, ఏప్రిల్ 8 : శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని నార్నూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ అన్నారు. తాడిహత్నూర్, నాగల్‌కొండ గ్రామాల్లో సోమవారం కేంద్రియ బలగాలతో పోలీస్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. గాదిగూడ ఎస్ఐ మహేశ్, ఏఎస్ఐ గంగారెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

షీ టీం, భరోసా సేవలపై అవగాహన

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని సోఫినగర్ గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షీ టీం, భరోసా సేవలపై సభ్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు రమాదేవి, మహిళా హోంగార్డు రమాదేవి పాల్గొన్నారు.

ముథోల్ : రభీంద్ర పాఠశాలలో వేడుకల్లో విద్యార్థులు..



భైంసా : పచ్చడి పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్చోడ : ఉపాధ్యాయులు, విద్యార్థులు..

ముందస్తు ఉగాది వేడుకలు

భైంసా, ఏప్రిల్ 8 : పండుగలు భారతీయ సంస్కృతికి ప్రతీకలని శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాల ప్రధానాచార్యులు గంగాధర్ అన్నారు. ఉగాది పండగను పురస్కరించుకొని సోమవారం ముందసుత వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, ఏప్రిల్ 8 : ముథోల్‌లోని రభీంద్ర పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేంధర్, ప్రిన్సిపాల్ సాయినాథ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీంరావు దేశాయ్ పాల్గొన్నారు.

బోథ్, ఏప్రిల్ 8 : సోనాలలోని వివేకానంద పాఠశాలలో ఉగాది సంబురాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ కృష్ణ చైతన్య పండుగ విశిష్టతను తెలిపారు. ఉపాధ్యాయులు స్నేహిక, రజిని, సౌమ్య, నిత్య, దివ్య, ప్రవలిక, సుష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, ఏప్రిల్ 8 : మండలకేంద్రంలోని సన్‌షైన్ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించారు. పూజలు చేశారు. పచ్చడిని విద్యార్థులకు పంచి పెట్టారు. ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు గణేశ్, రాకేశ్, సంగీత, శృతి, సుజాత, సుప్రియ, ప్రియాంక, జ్యోతి, ఐశ్వర్య, అఖిల, లావణ్య, భాగ్యలక్ష్మి, సాహితి, చందనా, భగ్యశ్రీ, విద్యార్థులు

దస్తురాబాద్‌లో.

దస్తురాబాద్, ఏప్రిల్ 8 : గొడిసేర్యాల ప్రాథమికొన్నత పాఠశాలలో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను వివరించారు. అనంతరం పచ్చడి తయారు చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రాజం, రాధిక, సత్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలపై అవగాహన కల్పించాలి

- ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్
- గుడిహత్నూర్ పీహెచ్‌సీ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్

గుడిహత్నూర్, ఏప్రిల్ 8 : ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ సిబ్బందికి సూచించారు. గుడిహత్నూర్ పీహెచ్‌సీని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసవాలు, స్టోర్, కంప్యూటర్ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా వారికి అందుబాటులో వైద్య సిబ్బంది ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వైద్యాధికారి శ్యాం సుందర్, సూపర్‌వైజర్లు పవార్ రవీందర్, అన్నపూర్ణ, ఫార్మసిస్ట్ శివాజీ పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ అనుమతులు తప్పనిసరి..

ఎదులాపురం, ఏప్రిల్ 8 : జిల్లాలో నిర్వహిస్తున్న ఆయుష్ (ఆయుర్వేద, హోమియో, సిద్ధ, నేచురోపతి, యోగ, యునాని) క్లినికులు, పాలి క్లినిక్‌లు, దవాఖానలకు రాష్ట్ర ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిమ్మెంట్ యాక్ట్-2010 ప్రకారం తప్పకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతులు పొందాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతుల కోసం జిల్లా వైద్య ఆర్యోగ శాఖ కార్యాలయంలో ఆప్లికేషన్ ఫామ్(ఎనెక్సర్-1) వెంటనే సమర్పించాలని పేర్కొన్నారు. వాటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాతనే నడుపాలని తెలిపారు. అనుమతులు లేకపోతే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

తాగునీటి సమస్యలపై స్పందించాలి



నార్నూర్ : సావిరిలో వివరాలు తెలుసుకుంటున్న డీపీవో శ్రీలత

నార్నూర్, ఏప్రిల్ : మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డీపీవో శ్రీలత పంచాయతీ సిబ్బందికి సూచించారు. గాదిగూడ మండలం సావిరితో పాటు పలు గ్రామాలను సోమవారం సందర్శించారు. పంచాయతీల్లో కార్యదర్శులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్య ఉన్న గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈమె వెంట ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శి సునీల్ తదితరులున్నారు.

ఎంపీడీవో సమావేశం..

నేరడిగొండ, ఏప్రిల్ 8 : గ్రామాల్లో నీటి సమస్యపై అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి రవీందర్ అధికారులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాలులో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రజ్వీర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫెరోజ్, వైద్యాధికారి సద్దాం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో స్పెషల్ డ్రైవ్..

ఇచ్చోడ, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఎంపీడీవో లక్ష్మణ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, మురుగు కాల్వల నిర్వహణ, తాగునీటి సమస్యలపై కాలనీవాసులతో చర్చించారు. మిషన్ భగీరథ నీరు సరిగా రావడం లేదని, కొందరు నల్లా కనెక్షన్‌కు కరెంట్ మోటర్లు అమర్చుకుంటున్నారని కాలనీ మహిళలు ఆయనకు వివరించారు. స్పందించిన ఎంపీడీవో విద్యుత్ శాఖ ఏఈతో ఫోన్‌లో మాట్లాడి, మిషన్ భగీరథ నీటి సరఫరా సమయం(ఉదయం 6 గంటల నుంచి 7:30)లో కరెంటు సరఫరా నిలిపివేయాలని సూచించారు. కాలనీలోని మూడు చోట్ల చేతి పంపులకు కరెంట్ బోర్లు బిగిస్తామన్నారు. పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ వాటర్ మ్యాన్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వసతులపై దృష్టిపెట్టాలి

ముథోల్, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై కమిటీ సభ్యులు దృష్టిపెట్టి, వాటి అభివృద్ధికి కృషిచేయాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. ముథోల్ మండలాభివృద్ధి కార్యాలయంలో సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మైసాజీ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల ఆయా చైర్మన్లు ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల, ఏప్రిల్ 8 : ప్రభుత్వ పాఠశాలలో వీవో అధ్యక్షురాలు చైర్‌పర్సన్‌గా, హెచ్ ఎం కన్వీనర్‌గా, విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు (ఏఏపీసీ) ఇటీవల ఏర్పాటు కాగా, ఐకేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వసతులు కల్పించాలని ఎంఈవో ముత్యం అన్నారు. సమావేశంలో ఎంపీడీవో రహీం, పంచాయతీరాజ్ డీఈ సురేష్, ఏపీఎం అశోక్, ఎంఎస్ అధ్యక్షురాలు బ్యాగరి లక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, ఏప్రిల్ 8 : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో అత్యవసర పనులకు మంజూరైన నిధులు వినియోగంపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎంఈవో మధుసూధన్, ఏఈలవ కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి, సీసీ రతిలాల్, లావణ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్మన్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం..

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 8 : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ ద్వారా 2024-25 సంవత్సరానికి గాను నిర్వహించే ఉచిత కోచింగ్ కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి మోహన్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 మందికి ఉచిత శిక్షణ ఉంటుందని, 22 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నీటి వృథాకు చెక్

మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీకి అడ్డుకట్ట వేసిన సిబ్బంది

దస్తురాబాద్, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి సోమవారం అధికారులు తాత్కాలికంగా అడ్డుకట్ట వేశారు. 'మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ' అని సోమవారం 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి అధికారుల నుంచి స్పందన లభించింది. కాగా, లీకేజీని అడ్డుకున్నా సంబంధిత కాలనీలోని 15 ఇండ్లకు నీటిని సరఫరా చేయలేదు. తాగునీరు అందించాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

ఎదులాపురం, ఏప్రిల్ 8 : నేషనల్ అయోడిన్ డెఫీషియెన్సీ డిజార్డర్స్ కంట్రోల్ ప్రొగ్రామ్(ఎన్ఎల్‌డీడీసీపీ)లో భాగంగా సోమవారం హమాలీ వాడ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో తాటిగూడ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు విద్యార్థుల్లో అయోడిన్ మోతాదు తెలిపే ఉప్పు, మూత్ర పరీక్ష, థైరాయిడ్ వాపు పరిశీలించినట్లు మెడికిల్ అఫిసర్ అవినాష్ తెలిపారు. సీవో రనిత, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఏఎన్ఎంలు పుష్పు, రమ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 8 : వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడిమేత మనోహర్ అన్నారు. ఇంద్రవెల్లి పీహెచ్‌సీలో సోమవారం వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్యుడు శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్ జాదవ్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత ఉండాలి

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రజ్వీర్

నేరడిగొండ, ఏప్రిల్ 8 : మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని ఎంపీడీవో రజ్వీర్ సిబ్బందికి సూచించారు. వెంకటాపూర్‌లో కొనసాగుతున్న ఉపాధి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. కూలీల హాజరు శాతం పరిశీలించారు. మస్టర్ల నిర్వాహణ తీరుపై పలు సూచనలు చేశారు. ఏపీవో వసంత్‌రావ్, టీఏ లక్ష్మణ్, ఎఫ్ఏ, కూలీలు పాల్గొన్నారు.

వైద్యశిబిరం సందర్శన

శిబిరాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి ధన్‌రాజ్

లక్ష్మణచాంద, ఏప్రిల్ 8 : మండలంలోని చామన్‌పెల్లిలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సోమవారం నిర్మల్ డీఎంహెచ్‌వో ధన్‌రాజ్ పరిశీలించారు. వ్యాధులు ప్రబలకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఇంటింటా జ్వర సర్వే నిర్వహించి, చికిత్స నిర్వహించాలని సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కలిపంచాలని తెలిపారు. ఆయన వెంట కార్యక్రమ నిర్వహణ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ జిల్లా నిర్వహణ, మీడియా అధికారి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రత్యూష, హెచ్ఈవో శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఉగాది జరుపుకోవాలి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 8 : ఆచారాలు, కట్టుబాట్లను పాటిస్తూ తెలుగు వారికంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపునిచ్చే ఉగాది పండుగను ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లా వాసులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనాదిగా వస్తున్న సంస్కృతీసంప్రదాయాలను ఆచరిస్తూ, వాటి ప్రాశస్త్యాన్ని భావితరాలకు తెలియజేయాలని పేర్కొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. సోమవారం పనులను పరిశీలించారు. అనంతరం కాలనీలో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. చైర్మన్ వెంట కాలనీ వాసులు తదితరులున్నారు.

నీటిని దోపిడీ చేసిన మంత్రి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 8: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి నీటిని దోచుకుపోయాడని నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు చేశారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ ముథోల్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యేలు రామారావు పటేల్, హరీశ్‌బాబుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో నీటి కరువు ఏర్పడడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై అధికారు లు, ప్రభుత్వానికి సమన్వయం లేకపోవ డంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాంసాగర్ నుంచి కరీంనగర్‌కు చెందిన ఓ మంత్రి నీటి దోపిడీకి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రాజెక్టు నుంచి 8 టీఎంసీల నీటిని వరద కాలువ ద్వారా వారి ప్రాంతానికి తరలించిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి సరస్వతీ కెనాల్‌కు నీటిని నిలుపుదల చేయడం వెనుక కుట్ర ఉందన్నారు. కెనాల్ కింద 30వేల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందని, నీళ్లు విడుదల చేయకపోతే రైతులతో కలిసి పోరాడనున్నట్లు వివరించారు.

ఒకరికి ఆరు నెలల జైలు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 8 : రోడ్డు ప్రమాదంలో ఒకరి మరణానికి కారణమైన నర్సాపూర్ మండలం గొల్లమాడకు చెందిన ద్యంత రాములుకు 6 నెలలు జైలు శిక్షతో పాటు రూ.6,500 జరిమానా విధిస్తూ నిర్మల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆర్ అజయ్‌కుమార్ సోమవారం తీర్పునిచ్చినట్లు జిల్లా కోర్టుల సమన్వయ అధికారి సక్రియా నాయక్ తెలిపారు.గొల్లమాడకు చెందిన బీ సాయికృష్ణ, పీ ప్రకాశ్ 2016, అక్టోబర్ 19న తోట పని ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో రాములు తన ట్రాక్టర్‌ను వేగంగా నడుపుకుంటూ వచ్చి బైక్‌ను ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలైన సాయికృష్ణ దవాఖానకు తరలిస్తుండగా, మృతిచెందాడు. అతడి సోదరుడు దేవేందర్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రామకృష్ణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఏపీపీవో జీ రామకృష్ణ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, నేరం రుజువైందని సక్రియా నాయక్ తెలిపారు.

ట్రాక్టర్ దొంగ అరెస్ట్

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 8 : పట్టణంలోని గాంధీనగర్‌లో 6వ తేదీన ట్రాక్టర్ దొంగతనానికి పాల్పడిన జగిత్యాల జిల్లా సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అరేటి రవిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేసినటుల ఎస్ఐ లింబాద్రి తెలిపారు. గాంధీనగర్ కాలనీకి చెందిన మహేందర్‌కు చెందిన ట్రాక్టర్, ట్రాలీ చోరీకి గురైందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, రవిని అరెస్ట్ చేసి, కడెం మండలం మద్దిపడగ గ్రామంలో దాచిన ట్రాక్టర్, ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మరో 4 డయాలసిస్ యంత్రాలు

ఎదులాపురం, ఏప్రిల్ 8 : ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానలోని డయాలసిస్ కేంద్రంలో మరో 4 రక్తశుద్ధి యంత్రాలు అందుబాటులోకి రానున్నాయని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. సరఫరా అయిన నాలుగు రక్తశుద్ధి యంత్రాలు యాజమాన్యమే నిర్వహించనుందని పేర్కొన్నారు. ఈ నెల 15 నుంచి సేవలందించడం ప్రారంభిస్తామని తెలిపారు.

13వ వార్డు కౌన్సిలర్ సస్పెండ్

ఎదులాపురం, ఏప్రిల్ 8 : పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ దర్శనాల లక్ష్మణ్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినటుల జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మక్క పంట దగ్ధం

లోకేశ్వరం, ఏప్రిల్ 8 : మండలంలోని పుస్పూర్‌లో గన్ను శ్రీనివాస్ రెడ్డి, గన్ను లస్మా రెడ్డికి చెందిన రెండెరాల మక్క చేను షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. సుమారు రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి, తమను ఆదుకోవాలని కోరారు.

స్వర్ణవాగులో పడి ఒకరు మృతి

సారంగాపూర్, మార్చి 8 : మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన అచ్చ ఆశన్న (50) ప్రమాదవశాత్తు స్వర్ణవాగులో పడి మృతి చెందాడని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బైక్‌పై పొలానికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి వాగులో పడ్డాడు. ఈ మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిప